
రంజాన్ వేళలు
ఇఫ్తార్ - ఆదివారం
సాయంత్రం - 6:34
సహర్ - సోమవారం
ఉదయం - 4:54

నష్టాల పాలు!

పాడి రైతులకు ప్రోత్సాహకం కరువు

- సకాలంలో అందక సతమతం.. పెండింగ్‌లో రెండు నెలల బిల్లులు
- జిల్లాలో రూ. 48.40కోట్ల బకాయిలు
- 2020 ఏప్రిల్ నుంచి ఇన్సెంటివ్స్ కోసం ఎదురుచూపు
- మోయలేని పోషణ భారంతో పాడి పశువుల అమ్మకాలు
- ప్రభుత్వం ఆదుకోవాలని పాడి రైతుల వేడుకోలు

జిల్లాలో పాల సేకరణ, నిలువ సామర్థ్యం వివరాలు (లీటర్లలో)

పాలశీతలీకరణ కేంద్రం	పాల నిలువ సామర్థ్యం	సేకరణ కేంద్రాలు	పాల సేకరణ
కడ్తాల్	40,000	51	22,007
షాద్‌నగర్	32,000	65	13,150
చల్లంపల్లి	5,000	18	7,170
చంద్రధన	5,000	17	5,111
మాడ్గుల	5,000	27	6,750
మన్నెగూడ	1,000	02	534
జైత్వారం	1,000	02	2,444
కొందుర్గు	8,000	47	8,190
కేశంపేట	5,000	10	2,350
ఎక్లాస్‌ఖాన్‌పేట్	3,000	07	1,600
పిట్టలగూడ	1,000	04	2,450
షాబాద్	5,000	13	2,400
వికారాబాద్	10,000	29	4,600
పాల్మాకుల	10,000	17	5,100

జిల్లాలో పాడి రంగం కునారిల్లుతోంది. కొన్నేళ్లుగా పాడి రైతులు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధంగా రూ.లక్షల పెట్టుబడితో ఉత్పత్తి చేసిన పాలకు గిట్టుబాటు ధర లభించడం లేదు. మద్దతు ధర కరువైంది. ప్రధాన ఆహార పంటలకు మద్దతు ధరలున్నట్లే.. పాలకు కనీస ధరల వ్యవస్థ లేకపోవడం రైతులకు ఇబ్బందిగా మారింది. పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సంస్థకు పాలుపోస్తున్న పాడి రైతులకు ప్రతీ లీటరుపై రూ.4చొప్పున ప్రభుత్వం ఇస్తున్న అదనపు ప్రోత్సాహకాలు అందటం లేదు. ఈ ప్రోత్సాహక మొత్తం కోసం 2020 ఏప్రిల్ నుంచి ఎదురు చూస్తున్నారు. ప్రమాదవశాత్తు గేదె మృతిచెందితే బీమా కూడా లభించడం లేదు. బ్యాంకర్ల నుంచి రుణ సౌకర్యం విషయంలోనూ మద్దతు కరువైందని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


షాబాద్‌లోని విజయ డెయిరీలో పాలు పోస్తున్న రైతు

లారీ గడ్డి ధర రూ.30వేలు

2020 ఏప్రిల్ నుంచి ప్రోత్సాహక నగదు అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పశుగ్రాసం, దాణా ధరలు పెరిగిపోవడంతో అప్పుచేసి పాడి పశువుల పెంపకాన్ని కొనసాగిస్తున్నారు. క్వింటాలు దాణా రూ.3వేలపైనే ఉంది. ట్రాక్టర్ ఎండు గడ్డి రూ.15వేలకు పైనే ఉంది. లారీ గడ్డికి రూ.30 వేలు వెచ్చిస్తున్నారు. పాల ఉత్పత్తి కంటే పాడి పశువులను బతికించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. ఇన్సెంటివ్స్‌కు సంబంధించి వెంటనే బడ్జెట్ కేటాయించి ఖాతాల్లో డబ్బు జమచేయాలని, లేకుంటే ఆందోళనకు దిగుతామని రైతులు హెచ్చరిస్తున్నారు.




చౌదరిగూడ మండలం లచ్చంపేట విజయ డెయిరీ కేంద్రంలో పాలు పోస్తున్న రైతులు

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్, మార్చి 23 : పాడి రైతులకు ప్రోత్సాహం కరువైంది. ప్రభుత్వం నుంచి ఆదరణ లేదని ఆందోళన చెందుతున్నారు. ఆర్థిక చేయూతకు గత ప్రభుత్వం ప్రత్యేకంగా రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రవేశపెట్టినా నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో ప్రయోజనం లేకుండా పోతోంది. ఫలితంగా వ్యవసాయ అనుబంధంగా ఉన్న పాడి రైతులు నష్టాల పాలవుతున్నారు. దీనికి తోడు పెరుగుతున్న దాణా ధరలతో పశుపోషణ మోయలేని భారంగా మారింది. జిల్లాలో 14 పాలశీతలీకరణ కేంద్రాలుండగా.. వీటిలో చిన్న తరహా కేంద్రాలు కూడా ఉన్నాయి. 13,100 లీటర్ల పాల నిల్వ సామర్థ్యం ఉంది. 309 పాల సేకరణ కేంద్రాల ద్వారా ప్రస్తుతం 83,856 లీటర్ల పాలను రైతుల నుంచి సేకరిస్తున్నారు. పాలలో వెన్న శాతాన్ని బట్టి ధర నిర్ణయిస్తారు. గేదె పాలకు కనిష్ఠంగా 5శాతం వెన్న ఉంటే.. లీటర్‌కు రూ.40.05 చెల్లిస్తున్నారు. గరిష్ఠంగా 10శాతం వెన్న ఉంటే లీటర్‌కు రూ.80.10 చెల్లిస్తున్నారు. అదే విధంగా ఆవు పాలకు కనిష్ఠంగా 3శాతం వెన్న ఉంటే రూ.40.25, గరిష్ఠంగా 4.9శాతం ఉంటే లీటరుకు రూ.46.90 చెల్లిస్తున్నారు. 15 రోజులకోసారి పాల బిల్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాల్సి ఉండగా గతేడాది అక్టోబరు బిల్లులు ఇప్పటి వరకు చెల్లించలేదు. ఈ ఏడాది జనవరి బిల్లులు ఫిబ్రవరిలో చెల్లించారు. అక్టోబరు, ఫిబ్రవరి నెలల పాల బిల్లులు చెల్లించాల్సి ఉంది. కొన్నిచోట్ల పాల కేంద్రం నిర్వాహకులు సొంతంగా రైతులకు డబ్బులు చెల్లిస్తున్నారు. మిగతా చోట్ల రైతులు పాల బిల్లుల కోసం నిరీక్షిస్తున్నారు.

రైతులకు రూ.48.4కోట్ల ప్రోత్సాహక బకాయిలు

రైతులు పాడి పోషణపై దృష్టి సారించాలనే ఉద్దేశంలో గత ప్రభుత్వం పాల ధరలను పెంచింది. సహకార సంస్థల్లో పాలను విక్రయించిన రైతులకు లీటరు పాలకు రూ.4 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. దాంతో పలువురు రైతులు, నిరుద్యోగ యువత పాడి పరిశ్రమపై దృష్టి సారించి ఆవులు, గేదెలను పోషిస్తూ ఉపాధి పొందుతున్నారు. రైతులకు లీటరు పాలకు అదనంగా ప్రోత్సాహక నగదు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం 2020 ఏప్రిల్ నుంచి వాటిని చెల్లించడం లేదు. రోజుకు 83,856 లీటర్ల పాలను 309 పాల కేంద్రాల నుంచి సేకరిస్తున్నారు. లీటరుకు 4 రూపాయల చొప్పున ఒక రోజుకు రూ.3,35,425 చెల్లించాల్సి ఉంది. 2020 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు సంబంధించి రూ.48,40,16,832 చెల్లించాల్సి ఉంది. వ్యవసాయ రంగానికి అనుబంధంగా పాడి పరిశ్రమను ఎంచుకున్న పాడి రైతులు ప్రోత్సాహక నగదు అందక ఇక్కట్లు పడుతున్నారు. పెరుగుతున్న ధరలతో పశుపోషణ మోయలేని భారంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తామన్న ప్రోత్సాహకం రాక నిరుత్సాహానికి గురవుతున్నారు.

పథకాలపై అవగాహన కరువు

విజయ డెయిరీ సొసైటీల్లో సభ్యులైన పాడిరైతుల కుటుంబాల్లో ఆడపిల్లల వివాహమైతే.. వారికి పెళ్లి కానుకగా రూ.5వేలు, పాడి రైతు చనిపోతే తక్షణ సాయంగా దహన సంస్కారాలకు రూ.5వేలు అందజేస్తారు. గేదెల పంపిణీ, రాయితీలో భాగంగా దాణా, గడ్డి విత్తనాలు, మినరల్ మిక్చర్, కాల్షియం పంపిణీ చేస్తున్నా.. వాటిపై అవగాహన లేక రైతులు అవేమీ పొందక నష్టపోతున్నారు.

పశుపోషణ భారంగా మారింది



ఖర్చులు పెరిగి పోవడంతో పశుపోషణ భారంగా మారింది. ఒక గేదెకు నెలకు రెండు సంచుల దాణా అవసరం. ఒక సంచి దాణాకు రూ.1,200, ట్రాక్టర్ గడ్డికి రూ.15వేల వరకు ఖర్చుపెట్టాల్సి వస్తుంది. నాకు 8 గేదెలు, 3 ఆవులున్నాయి. రోజుకు 20 లీటర్ల వరకు పాల ఉత్పత్తి జరుగుతోంది. విజయ డెయిరీ కేంద్రంలో పాలు పోస్తున్నాను. పాల బిల్లులు సకాలంలో అందడం లేదు.

- గంధం గౌరీశ్వర్, పాడి రైతు, షాబాద్

సకాలంలో బిల్లులు అందక అప్పులు చేశా



15 రోజులకోసారి పాల బిల్లులు చెల్లించడం లేదు. చేతి నుంచి డబ్బులు చెల్లించాల్సి వస్తుంది. బిల్లులు సకాలంలో అందక అప్పు చేశా. విజయ డెయిరీకి రైతులు పాలు పోసేందుకు ఆసక్తి చూపుతున్నారు కానీ, ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహకం అందడం లేదు. లీటరుకు రూ.4 చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం ఇవ్వాల్సిన ప్రోత్సాహకం ఇప్పటివరకు ఇవ్వలేదు.

- రామచంద్రయ్య, విజయ డెయిరీ కేంద్రం నిర్వాహకుడు, లచ్చంపేట

అదనపు ప్రోత్సాహకం ఇవ్వడం లేదు



ప్రభుత్వం లీటరుపై 4 రూపాయలు చొప్పున అందించాల్సిన అదనపు ప్రోత్సాహకం ఇవ్వడం లేదు. రెండేళ్లుగా వాటికోసం ఎదురు చూస్తున్నాం. గత ప్రభుత్వం ఇస్తామని చెప్పినా ఇప్పటివరకు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలి. వెంటనే ప్రోత్సాహకం అందివ్వాలి.

- గొల్ల అంజయ్య, పాడి రైతు, లచ్చంపేట

కమనీయం.. శ్రీ వేంకటేశ్వరుడి కల్యాణం


శ్రీనగర్‌లో స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

మహేశ్వరం, మార్చి 23 : శ్రీనగర్‌లో ప్రసిద్ధ ఆదిలక్ష్మీ అలివేలుమంగ సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తిరు కల్యాణోత్సవాన్ని శుక్రవారం రాత్రి వైభవోపేతంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు తుక్కుగూడ, మహేశ్వరం, కందుకూరు మండలాలతో పాటు నగర శివారుప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గతంలో హోం మంత్రిగా పనిచేసిన టి.దేవేందర్‌గౌడ్ కుటుంబ సభ్యులు ఈ కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. 110సంవత్సరాల చరిత్ర గల ఈ ఆలయంలో స్వామి వారి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ తిరు కల్యాణోత్సవాలను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి టి.వీరేందర్‌గౌడ్, ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు శేషం జగన్నాథచార్యులు, సింహాచార్యులు ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాల్లో టి.దేవేందర్‌గౌడ్, విజయేందర్‌గౌడ్, వీరేందర్‌గౌడ్, మధు మోహన్‌గుప్తా, తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ మధుమోహన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


భక్తులను అలరించిన నృత్య కార్యక్రమాలు

'క్యామ'కు భువనగిరి బీఆర్ఎస్ టికెట్!

- ప్రశాంత్‌రెడ్డికి చివరి క్షణంలో దక్కని అవకాశం


క్యామ మల్లేష్

ఇబ్రహీంపట్నం, మార్చి 23 : భువనగిరి పార్లమెంట్ స్థానం బీఆర్ఎస్ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు క్యామ మల్లేష్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన క్యామ మల్లేష్‌ను ఇక్కడ నుంచి బరిలో దింపడం ద్వారా బీసీల ఓట్లను ఆకట్టుకోవచ్చని బీఆర్ఎస్ భావించినట్లు తెలిసింది. వాస్తవానికి ఈ స్థాన అభ్యర్థి విషయంలో బీఆర్ఎస్ తర్జనభర్జన పడింది. ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తనయుడు ప్రశాంత్‌రెడ్డి(బంటి)ని బరిలో దింపాలని భావించింది. పోటీకి సిద్ధంగా ఉండాలని కూడా ఆయనకు సంకేతాలు పంపింది. అయితే స్థానిక రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని క్యామ మల్లేష్ పేరును ఖరారు చేసింది. ఈ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను ఆ పార్టీ ప్రకటించిన విషయం తెలిసిందే. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యం, ఇతరత్రా కారణాలను బేరీజు వేసిన బీఆర్ఎస్ అధిష్ఠానం చివరకు సీనియర్ నాయకుడు మల్లేష్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. ఇదిలా ఉంటే బీఆర్ఎస్‌లో చేరిన నాటి నుంచి క్యామ మల్లేష్‌కు అవకాశాలు దక్కలేదు. ఈ విషయంలో ఆయన అనేక సార్లు అసంతృప్తికి గురయ్యారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉండి 2018 ఎన్నికల సమయంలో ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు సముచిత స్థానం కల్పిస్తామని నాటి సీఎం కేసీఆర్ హామీ ఇచ్చినా అవకాశం దక్కలేదు. 2014 ఎన్నికల్లో మల్లేష్ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. అప్పట్లో మల్‌రెడ్డి రంగారెడ్డి సోదరుడు రాంరెడ్డి కాంగ్రెస్ రెబల్(స్వతంత్ర) అభ్యర్థిగా రంగంలో ఉండడంతో మల్లేష్ ఓటమి పాలయ్యారు. నాటి నుంచి మల్‌రెడ్డి బ్రదర్స్‌తో ఆయన విభేదించి బీఆర్ఎస్‌లో చేరారు. కాగా ఎమ్మెల్యే స్థాయి పదవి కల్పించి న్యాయం చేస్తామని ఎన్నికల ముందు ఇబ్రహీంపట్నంలో జరిగిన బహిరంగ సభలో కేసీఆర్ ప్రకటించారు కూడా. ఐదేళ్లపాటు ఆయన పార్టీ కోసం తన వంతుగా పనిచేసినా ఎలాంటి అవకాశం లభించలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఉన్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డికే తిరిగి అవకాశం కల్పించడంతో అప్పట్లో అలకబూనిన ఆయన్ను కేసీఆర్, కేటీఆర్‌లు బుజ్జగించారు. లోక్‌సభ ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. భువనగిరి పార్లమెంట్ నుంచి పోటీచేసే అవకాశం ఇప్పటి వరకు ప్రధాన పార్టీల నుంచి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలెవ్వరికీ దక్కలేదు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో రంగారెడ్డి జిల్లా నుంచి ఒక్క ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం మాత్రమే ఉండడం దీనికి కారణం. బీఆర్ఎస్ తొలిసారి జిల్లా వ్యక్తి అయిన క్యామ మల్లేష్‌కు పోటీకి అవకాశం కల్పించడం విశేషం.

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?

- పది నెలలుగా కంకర వద్దే నిలిచిన తుమ్మలూరు-మహేశ్వరం రోడ్డు విస్తరణ పనులు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. వాహనదారుల ఇబ్బందులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు


నెలల పాటు కంకరకే పరిమితమైన తుమ్మలూరు రోడ్డు

మహేశ్వరం, మార్చి 23 : తుమ్మలూరు మీదుగా అటు మహేశ్వరం ఇటు శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారికి రోజూ వందలాది వాహనాలు వెళ్లే రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో పది నెలలుగా ఈ రోడ్డు ద్వారా ప్రయాణించే వాహనదారుల, ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రోడ్డు విస్తరణకు 5 కిలో మీటర్లకు రూ.14కోట్లు విడుదల చేసింది. ప్రారంభంలో పనులు వేగవంతగానే చేసిన కాంట్రాక్టర్ ఇప్పుడు పనులపై నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో తుమ్మలూరు-మహేశ్వరం ప్రజలే కాకుండా రెండు జాతీయ రహదారులైన శ్రీశైలం, బెంగళూరు హైవేలకు అనుసంధానంగా చేపట్టిన ఈ రోడ్డు పనులు పడకేశాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డుపై వెళ్లే ప్రతీ వాహనానికి కంకర రాళ్లు తగిలి వాహనాలు రిపేరుకు వస్తున్నాయి. తరచూ అదుపు తప్పి బోల్తా పడుతున్నాయి. దుమ్ముతో ద్విచక్రవాహనదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. బెంగళూరు జాతీయ రహదారి ప్రాంత వాహనాలు, ప్రయాణికులు శ్రీశైలం జాతీయ రహదారికి చేరుకోవాలంటే తుమ్మలూరు-మహేశ్వరం రోడ్డు మార్గం గుండానే వెళ్లాలి. ఇంత ప్రాధాన్యం ఉన్న ఈ రోడ్డు విస్తరణ పనులు పది నెలలుగా నత్తనడకన సాగుతున్నా పట్టించుకునే నాథుడు కరవయ్యాడు. కొత్త ప్రభుత్వంలోనైనా ఈ రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెరుగుతుందా? లేదా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. తుమ్మలూరు రోడ్డు పనులను ప్రారంభించేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజినీర్ మోహన్‌నాయక్‌లను గ్రామయువకులు కలిసి మొరపెట్టుకున్నారు. పది నెలలుగా రోడ్డు విస్తరణ పనులతో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై వారికి వివరించారు.


కంకర రోడ్డుపై ప్రమాదానికి గురైన కారు(ఫైల్)

కంకర రోడ్డుతో ప్రాణాలకు ముప్పు



రోడ్డు పనులకు గత ప్రభుత్వంలోనే రూ.14కోట్లు విడుదల అయినా కాంట్రాక్టర్ పనులను వేగవంతం చేయడంలేదు. ప్రజలు కంకర రోడ్డుపై పోవాలంటే ఇబ్బందులు పడుతున్నాం. ఈ రోడ్డుపై ఎక్కడోచోట రోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. రోడ్డు పనులు వెంటనే చేయకుంటే గ్రామస్తులందరం శ్రీశైలం-హైదరాబాద్ రహదారిని నిర్బంధిస్తాం. రోడ్డు పనులను పూర్తిచేసి ఇబ్బందులు తీర్చాలి.

- కె.శ్రీహరి, తుమ్మలూరు మాజీ ఉప సర్పంచ్

ఆమనగల్లులో తల్లిదండ్రులకు పాదపూజ

ఆమనగల్లు, మార్చి 23 : ఆమనగల్లులోని కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో శనివారం తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు సుమారు 500 మంది సహజ ఆనందయోగ గురూజీ రమేశ్‌జీ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. పాఠశాల జెడ్‌ఐ శేఖర్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్లు వి.శ్రీనివాస్ గుప్తా, రవీంద్రానంద్, సుదర్శన్, మురళీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రుతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్‌దాస్ బృందం నిర్వహించిన కళా ప్రదర్శనలు అలరించాయి. సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదని, నవమాసాలు మోసి మనకు జన్మనిచ్చి లోకాన్ని చూసించే తల్లి కనిపించే దైవం అని ముఖ్య అతిథులన్నారు.తల్లిదండ్రుల ప్రేమకు సాటి లేదన్నారు. అమ్మకు మనం ఏమిచ్చి రుణం తీర్చుకోగలం అని ప్రతీ బిడ్డ ఆలోచించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విఠల్‌గౌడ్, రామాచారి, బాబు, ప్రేమ్‌రాజ్, నర్సింహ, హెచ్‌ఎం.శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


తల్లిదండ్రులకు పాద పూజ చేస్తున్న విద్యార్థులు

విజ్ఞానం దేశాభివృద్ధికి బాటలు వేయాలి

- హైకోర్టు జడ్జి సురేందర్
- సీవీఆర్ కళాశాల 23వ వార్షికోత్సవం


జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జడ్జి, చైర్మన్

ఆదిభట్ల, మార్చి 23 : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవాటు చేసుకోవాలని హైకోర్టు జడ్జి సురేందర్ అన్నారు. ఆదిభట్ల పరిధి సీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన 23వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన జస్టిస్ సురేందర్.. కాలేజీ చైర్మన్ రాఘవ వి.చెరబుడ్డి, ప్రిన్సిపల్ కె.రామ్మోహన్‌రెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో మెలగాలన్నారు. లక్ష్యం సాధించేందుకు కఠోర సాధన చేయాలన్నారు. విజయం సాధిస్తేనే ఉన్నత స్థానం, సమాజంలో గౌరవం దక్కుతుందన్నారు. విద్యార్థి విజ్ఞానం దేశ అభివృద్ధికి ఉపయోగపడాలన్నారు. సీవీఆర్ కళాశాల చైర్మన్ రాఘవ వి చెరబుడ్డి మాట్లాడుతూ తమ కళాశాల రెండు దశాబ్దాల ప్రస్థానంలో యాజమాన్యంతో పాటు ఇక్కడ పనిచేసే ప్రతీ వ్యక్తి పాత్ర ఉందని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. కళాశాలలో పది, పదిహేను సంవత్సరాలుగా పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని చైర్మన్ సన్మానించారు. జీఆర్ఇ, క్యాట్ లాంటి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన బీ.టెక్, ఎం.టెక్ విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందజేశారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివారెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి విజయమేరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,8.00,10.00	జీఎస్ఎమ్ - మదీనగూడ 10.20,1.30,4.40,7.50,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.05,4.10,7.15,10.20
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.20,4.00,7.30,10.30	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.00,1.10,4.20,7.30,10.40	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,1.10,4.20,7.30,10.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20,7.30,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.20,1.25,4.30,7.35,10.40

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
Cinepolis సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం

వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న, గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 2.00,9.00
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	అంజలి 70 - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
తారకరామ - కాచిగూడ 11.15,2.15	శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,6.20	స్వప్న 70ఎంఎం - కాటెదాన్ 2.15,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.30PM	లక్ష్మి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
శ్రీశ్రీ 70 - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి కమం - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 2.15,9.15	మెట్రో 70 - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00	
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.15,8.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,4.20,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.20,7.15	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,4.20,10.30

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ నెక్లెస్ రోడ్ | AMB గచ్చిబౌలి రోడ్ | టివోలి
ఏషియన్ సినీమార్ట్ ఆర్.సి.పురం | ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్
PVR: ఫోరంమాల్ - కూకట్‌పల్లి, సెంట్రల్ - పంజాగుట్ట, ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్, ఎల్&టి - పంజాగుట్ట, ఐకాన్ - మాదాపూర్, ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌల్లి, ఆట్రియమ్ - గచ్చిబౌల్లి, ఆర్.కె - బంజారాహిల్స్, ముసారాంబాగ్, ఎర్రమంజిల్, ఎస్2 - మల్లాపూర్
INOX: జివికె - బంజారాహిల్స్, ఎంపి మాల్ - కాచిగూడ, జిఎస్ఎమ్ - మదీనాగూడ, నెక్లస్ - కావాడిగూడ
MIRAJ CINEMAS: శాలిని శివాని - కొత్తపేట, ఎ2ఎ సెంట్రల్‌మాల్ - బాలానగర్, సినీటౌన్ - మియాపూర్, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, గీత - చందానగర్
Cinépolis: సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి, డిఎస్ఎల్ - ఉప్పల్, మంత్రా - అత్తాపూర్, సుధ - శాలిబండ
ASIAN: రాధిక - కాప్రా, సినీస్క్వేర్ - ఉప్పల్, ఎమ్ క్యూబ్ - అత్తాపూర్, సినీప్లానెట్ - కొంపల్లి, శివగంగ - గడియన్నారం, స్వప్న - కాటెదాన్, ఎంజేఆర్ ముక్తా ఎ2 - నారపల్లి
ఏషియన్ షా షహెన్‌షా హెచ్ఎమ్‌టి చింతల్ | మల్టీప్లెక్స్ విజయలక్ష్మి | ప్లాటినమ్ మూవీ గచ్చిబౌల్లి
తారకరామ థియేటర్స్ ఇసిఐఎల్ ఎక్స్ రోడ్స్ | జిపిఆర్ కూకట్‌పల్లి

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	INOX జి.వి.కెమాల్ - బంజారాహిల్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఎస్2 70 - వరంగల్	శ్రీనివాస - నర్సాపూర్	తిరుమల 70ఎంఎం - గజ్వేల్
శ్రీదేవి 70 - హన్మకొండ	తిరందాస్ 70 - కరీంనగర్	రినోచ 70ఎంఎం - కారెపల్లి
శ్రీనివాస - కరీంనగర్	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వెంకటేశ్వర 70ఎంఎం - కోదాడ
గీతా - నిజామాబాద్	రామకృష్ణ 70 - నగర్‌కర్నూల్	హరిహర కమం - జమ్మికుంట
వేణుమాల్ - నిజామాబాద్	భువనేశ్వరి 70 - విజా	కృష్ణ టాకీస్ - నందిపేట
సినిమాస్ - ఆర్మూర్	రామకృష్ణ 70 - వనపర్తి	లక్ష్మి టాకీస్ - లింగలఘన్‌పూర్
తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస టాకీస్ - అమంగల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

ఈ నెల 27న గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ బర్త్ డే సందర్భంగా



మీ అభిమాన థియేటర్లలో



నేడే చూడండి
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,6.00,9.00




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.35am	సినిమాస్ - చందానగర్ 4.40pm
PVR ఎస్2 నోమ - మల్లాపూర్ 1.05pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

శ్రీదేవి - హన్మకొండ	హరిహర 70 - జమ్మికుంట	వెంకటరమణ 70 - జడ్చర్ల
సత్య 70ఎంఎం - సూర్యాపేట	తిరుమల 70 - కరీంనగర్	పరమేశ్వరి 70 - కొత్తగూడెం
సత్యలక్ష్మి 70ఎంఎం - అచ్చంపేట	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వాసవి 70ఎంఎం ఎ/సి - వైరా

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.30pm
PVR ఎస్2నోమ - మల్లాపూర్ 1.15pm	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 4.15pm

శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00

ఎస్2 - వరంగల్	శివ సాయి 70ఎ/సి - విజా	నేషనల్ 70 ఎసి - కల్వకుర్తి	శ్రీనివాస 70 - హుజూర్‌నగర్
వెంకటేశ్వర 70 - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	రామా 70ఎంఎం - వనపర్తి	వెంకటరమణ 70 - జడ్చర్ల
సాయిరాం 70 - ఖమ్మం	నటరాజ్ 70 - నిజామాబాద్	పివిఎన్ 70ఎంఎం - నల్గొండ	సాయిబాబా 70 - శంకర్‌పల్లి
పరమేశ్వరి 70 - కొత్తగూడెం	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	మ్యాజిలోక 70 - గోదావరిఖని	కాకతీయ 70 - పరకాల
శ్రీనివాస 70 - నర్సాపూర్	భవాని 70 ఎ/సి - కొత్తకోట	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస 70 - జగిత్యాల
			సూర్య కమం - నెక్కొండ

SUPER HIT నేడే చూడండి



పండ్ల తోటల సాగుకు ప్రాధాన్యమివ్వాలి



ఖర్జూర గుత్తిని పరిశీలిస్తున్న అధికారి నీరజగాంధీ, ఏడీఏ సంజయ్‌కుమార్

కందుకూరు, మార్చి 23 : రైతులు వ్యవసాయంతో పాటు పట్ల తోటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా ఉద్యాన వన, పట్టు పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ నీరజగాంధీ అన్నారు. శనివారం ఏడీఏ సంజయ్ కుమార్‌తో కలిసి సరస్వతి గూడలో పండ్ల తోటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో రైతులు పండ్ల తోటలకు క్రమం తప్పక నీటిని అందించాలన్నారు. సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుకోవాలన్నారు. సరస్వతి గూడలోని రైతులు మల్బరి తోటలను పెంచుకుంటూ రోజూ లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు. మల్బరి చెట్లకు వచ్చే పండ్లను ఉదయం మార్కెట్‌కు తరలించకుండా నగరం నుంచి వ్యాపారులు ఇక్కడికే వచ్చి కొంటుండంతో రైతులకు సమయం కలిసి వస్తోందని ఆమె రైతుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్‌రెడ్డి ఖర్జూర తోటను పరిశీలించారు. ఖర్జూర తోటల్లో అంతర పంటగా కూరగాయల సాగు కూడా చేపట్టవచ్చని అన్నారు. వారివెంట మండల ఉద్యానవన అధికారి సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

'కాసాని'ని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

- మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సబితారెడ్డి, పక్కన చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్

పరిగి, మార్చి 23 : బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం పరిగిలోని ఎస్ గార్డెన్‌లో మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి సబితారెడ్డితో పాటు చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, రాజేంద్రనగర్, చేవెళ్ల ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, ఎమ్మెల్సీ వాణీదేవి, పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్‌లు పాల్గొన్నారు. సబితారెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీ స్థానాన్ని మాజీ సీఎం కేసీఆర్ చాలెంజ్‌గా తీసుకున్నారని, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు కూడా అదే స్ఫూర్తితో పనిచేసి జ్ఞానేశ్వర్‌ను భారీగా మెజార్టీతో గెలిపించేలా పని చేయాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాకు వంద రోజుల్లో ఏం చేశాడని ప్రశ్నించారు. కాంగ్రెస్ రాగానే కరెంట్ పాయే.. కరువోచ్చెనని అన్నారు. రైతు రుణమాఫీ, రూ.4,000 పింఛన్ ఏమైందని అన్నారు. బీజేపీకి జైశ్రీరాం, కాంగ్రెస్‌కు కండువాలు మార్పించుడు తప్పా మరోటి లేదన్నారు. జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తాను జడ్పీచైర్మన్‌గా, ఎమ్మెల్సీగా జిల్లాకు ఎంతో సేవ చేశానని, ఎంపీగా అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. కేసీఆర్ ఎంపీ అభ్యర్థిగా జ్ఞానేశ్వర్‌ను పంపించాడని, చాలెంజ్‌గా తీసుకుని గెలిపించుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. పదేళ్లలో ఎంతో సేవ చేశామని, ఒక్కసారి అధికారం కోల్పోతే బాధపడాల్సిన అవసరం లేదని అన్నారు.

మీ కర్మ.. పోయేవాళ్లు పోండి

మీ కర్మ... పోయేవాళ్లు పోండి.. మేము కేసీఆర్ వెంటే ఉంటాం.. అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డిపై ప్రకాశ్‌గౌడ్ ఫైర్ అయ్యారు. రాజకీయాల్లోని రంజిత్‌రెడ్డిని ఎంపీగా పార్లమెంట్‌కు పంపిస్తే.. ఇప్పుడు కష్టాల్లో ఉన్న పార్టీని వీడేందుకు మనసు ఎలా ఒప్పిందంటూ ప్రశ్నించారు. ఈ రోజు మన పార్టీ ఓడిపోయింది. అంతమాత్రాన పార్టీ గురించి తక్కువగా మాట్లాడితే మంచిది కాదని, మనల్ని నమ్ముకున్నప్పుడు, మనం కేసీఆర్‌ను నమ్ముకుని పార్టీకోసం పనిచేయాలని కోరారు. కలిసికట్టుగా పనిచేసి కాసానిని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. పార్టీని నుంచి పోయినవాళ్ళకు బుద్ధి చెప్పాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. నమ్ముకున్న వ్యక్తి పార్టీని వదిలి వెళ్ళిపోతే ఎలా? అని ప్రశ్నించారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో నలుగురం ఎమ్మెల్యేలం ఉన్నాం. మిగతా మూడు నియోజకవర్గాల్లో కూడా పార్టీ బలంగా ఉంది. అందరూ సమిష్టితో పనిచేస్తే గెలుపు ఖాయమన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు వీరేశ్‌ముదిరాజ్, మునిసిపల్ చైర్మన్ అశోక్, ఎంపీపీలు అరవింద్‌రావు, మల్లేశం, జడ్పీటీసీలు నాగిరెడ్డి, హరిప్రియరెడ్డి, ఎంపీ పీలు మేఘమాల, రాందాస్ నాయక్, శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మనువాద వారసులను తరిమికొట్టాలి

- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్



సమావేశంలో ఐక్యత చాటుతున్న నాయకులు

ఘట్‌కేసర్, మార్చి 23 : మనువాద వారసులను తరిమికొట్టేందుకు బుద్ధి జీవులంతా ఏకం కావాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. శనివారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీ నగర్‌లో మాలమహానాడు రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సుధాకర్ మాట్లాడుతూ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలు మూల స్తంభాలుగా బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రాస్తే.. కొందరు దాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. నేడు కేంద్ర ప్రభుత్వ పాలనలో రాజ్యాంగంలోని మౌళిక సూత్రాల పునాదులు ధ్వంసమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జీవించే హక్కును, మాట్లాడే స్వేచ్ఛను కోల్పోతున్నామన్నారు. ఇలాంటి ఫాసిస్టు పాలన ప్రజలను కులాలు, మతాలుగా విడగొడుతూ మనువాద వారసత్వాన్ని అమలు చేస్తున్నదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను, సహజ వనరులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లపరం చేస్తున్నదని ఆరోపించారు. ఆహార అలవాట్లపై జాతీయవాదం పేరుతో దళిత, మైనార్టీ వర్గాలపై జరిగిన దాడుల నుంచి మణిపూర్‌లో గిరిజన మహిళలను వివస్త్రలను చేసిన సంఘటనల వరకు రాజ్యాంగ హక్కులను కేంద్రం కాలరాస్తూనే ఉందన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర కావాలని, సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతన్నలు ప్రజాస్వామిక పోరాటాన్ని సాగిస్తే వారిని అణిచివేసిందని, కొందరిని బలిగొన్నదని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పే వరకు తెగించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం మాలలకు తగిన ప్రాముఖ్యత కల్పించాలని డిమాండ్ చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి భైరి రమేష్, జాతీయ ఉపాధ్యక్షులు ఎం.బాబురావు, భాస్కర్, సత్యనారాయణ, అంజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిప్పల నర్సింగరావు, శ్రీరాములు, పురుషోత్తం, వెంకటస్వామి, రవికాంత్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గడ్డం మహేష్, వైస్ ప్రసిడెంట్ అంజనేయులు, మల్లేష్ మురళి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన'తో పెరిగిన విశ్వాసం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



పార్టీలో చేరిన ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్‌కు కండువా కప్పుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆమనగల్లు, మార్చి 23 : కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన పట్ల ప్రజల్లో మరింత విశ్వాసం ఏర్పడిందని, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 14 పార్లమెంట్ స్థానాలు గెలుపొందడం ఖాయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకతను గ్రహించిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఉనికి కోసం కుట్ర రాజకీయాలు సాగిస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన వెల్దండ ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్, పలువురు నాయకులు, కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే సమక్షంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈమేరకు ఎంపీపీతో పాటు నాయకులకు పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీసింగ్‌తో కలిసి కసిరెడ్డి పార్టీ కండువాలు కప్పారు. అనంతరం కసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా రంజక పాలన సాగిస్తుందని.. అందుకే ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికార దాహంతో అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ మత రాజకీయాలు సాగిస్తుందని మండిపడ్డారు. పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సంజీవ్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ వెంకటమ్మ, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

కసిరెడ్డిని కలిసి ఫరీద్

ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శిగా నియమితులైన ఆమనగల్లు పట్టణానికి చెందిన ఎండీ ఫరీద్ శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఫరీద్‌ను కసిరెడ్డి సత్కరించి అభినందించారు.

అలరించిన సంగీత విభావరి

- సంగీతంలో ఓలలాడించిన 'అరుణ సాయిరాం' ● సత్యధామంలో మిన్నంటిన హర్షధ్వానాలు



సంగీత్ ఉత్సవ్‌లో పాల్గొన్న ప్రేక్షకులు, భక్తులు



గేయాలను ఆలపిస్తున్న అరుణ సాయిరాం

సదాశివపేట, మార్చి 23 : భారత సాంప్రదాయ సంగీత గాయని, కర్ణాటక శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, కేంద్ర సంగీత నాటక అకాడమీ ఉపాధ్యక్షురాలు అరుణ సాయిరాం సంగీత విభావరి అలరించింది. మర్పల్లి మండలం బిల్‌కల్ గ్రామ శివారులో గల (సత్యధామ్) సత్యనారాయణ స్వామి ఆలయ ఆవరణలో శనివారం సత్యధామ్ వ్యవస్థాపకులు ఎం.వి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సంగీత్ ఉత్సవ్'లో ప్రఖ్యాత సంగీత కళాకారిణి అరుణ సాయిరాం తన గాత్రంలో పలువురు వాగ్గేయకారుల కృతులను ఎంతో శ్రావ్యంగా ఆలపించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. గణేశ కృతి, రంగపుర విహారా, గోవిందా గోవిందా, త్యాగరాజ కృతులు, ముత్తుస్వామి దీక్షితర్, రామ నీనామమే రుచిరా, శ్రీ సత్యనారాయణ, బంతురితువ్వ వినయ రామ వంటి గేయాలను సంగీత కృతులతో 'అరుణ సాయిరాం' శ్రావ్యంగా గానం చేసి ఆహుతులను అలరించారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పద్మశ్రీ అరుణ సాయిరాం దక్షిణ భారతీయ సంగీతంలో అత్యంత ప్రసిద్ధ స్వరాలలో ఒకరిగా ప్రశంసించబడ్డారన్నారు. అదే సమయంలో స్వరకర్త, సహకారి, గురువు, మానవతావాది, పరోపకారి, వక్తగా గుర్తింపు పొందారన్నారు. ఆమె సంగీతం విద్వాంసులను, వాగ్గేయకారులను, సామాన్యులను ఆకర్షించిందన్నారు. బ్రిక్స్ వార్షిక గుర్తింపు అవార్డు 2023-24, ఇండియా టుడే 2023-24 అవార్డు, భారతదేశపు టాప్ 100 మహిళా అచీవర్స్‌లలో అరుణ సాయిరాం ఒకరిగా నిలిచారన్నారు. 2023లో ఫ్రాన్స్ ప్రభుత్వం 'అరుణ'కు ప్రతిష్ఠాత్మకమైన 'చెవాలియర్ అవార్డు'ను ప్రదానం చేసిందన్నారు. ఇది ఆమె సాధించిన అసాధారణ విజయం అని ఆయన కొనియాడారు. దక్షిణ భారతీయ సంగీతం ఓ ఆధ్యాత్మిక అన్వేషణ, ఒక తాత్విక ప్రయాణం, పారవశ్యం అయితే అరుణ సాయిరాం ఓ సంగీత కళానిధి అని అన్నారు.

మహిళా సాధికారతకు పెద్దపీట

- ఐసీడీఎస్ సీడీపీవో రోజా ● ఘనంగా పోషణ పక్షోత్సవం ● పౌష్టికాహారంపై అవగాహన



పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీడీపీవో రోజా

ఆమనగల్లు, మార్చి 23 : మహిళల భద్రత, సంరక్షణ, సాధికారితకు ప్రభుత్వాలు పెద్ద పీట వేస్తున్నాయని ఆమనగల్లు ఐసీడీఎస్ సీడీపీవో రోజా అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ఓ గార్డెన్‌లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, పోషణ పక్షోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఎంపీడీవో పారుఖ్‌హుస్సేన్, మెడికల్ ఆఫీసర్ విజయలు హాజరయ్యారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లతో కలిసి సీడీపీవో రోజా జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. యువతులు, విద్యార్థినులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పోషణ పక్షోత్సవంలో భాగంగా చిరుధాన్యాలు, విటమిన్లు కలిగిన ఆహార పదార్థాల ప్రదర్శన నిర్వహించి మహిళలకు అవగాహన కల్పించారు. రోజా మాట్లాడుతూ బాలికల సంరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఎస్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.



క్యాంటీన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

మల్లారెడ్డి వర్సిటీలో ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు

మేడ్చల్ టౌన్, మార్చి 23 : అన్నంలో పురుగులు వస్తున్నాయంటూ గత కొద్ది రోజులుగా మల్లారెడ్డి యూనివర్సిటీ బాలికల హాస్టల్ విద్యార్థులు చేపడుతున్న ఆందోళనల పై ఎట్టకేలకు ఫుడ్‌సేఫ్టీ అధికారులు, సమాఖ్య హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ కమిటీ సభ్యులు శనివారం యూనివర్సిటీలోని హాస్టల్‌ను సందర్శించి తనిఖీలు చేపట్టారు. విద్యార్థులకు హాస్టల్ క్యాంటీన్‌లో పెడుతున్న భోజనంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం టిఫిన్లు, మధ్యాహ్న భోజనం, రాత్రి డిన్నర్‌లో పెడుతున్న ఆహార పదార్థాల గురించి సభ్యులు తెలుసుకున్నారు. హాస్టల్ నిర్వహణలో భాగంగా తగిన ప్రమాణాలు పాటిస్తున్నారా? లేదా? అనే విషయాలు తెలుసుకున్నారు. తనిఖీల్లో సమాఖ్య హ్యూమన్ రైట్స్ జాతీయ కమిటీ చైర్మన్ సాయికుమార్ గౌడ్, ఈసీ వినయ్‌కుమార్, శివ చరణ్ సింగ్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూకైలాస్‌లో శనిత్రయోదశి పూజలు



తాండూరు రూరల్, మార్చి 23 : శనిత్రయోదశిని పురస్కరించుకుని అంతారం భూకైలాస్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని శనైశ్చరునికి శనివారం అర్చకులు రవిశంకర్‌స్వామి, బిచ్చయ్య, జగదీష్, ఆనంద్‌స్వామి తైలాభిషేకం, పండ్లు, జిల్లేడు పూలు, ఆకులతో పూజలు చేసి అలంకరించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

మంత్రిగా మల్లారెడ్డి చేసిందేమీ లేదు

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్



విలేకరులతో మాట్లాడుతున్న వజ్రేష్‌యాదవ్

శామీర్‌పేట, మార్చి 23 : మంత్రిగా ఐదేళ్లు పనిచేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గాన్ని నిలువు దోపిడీ చేసిన మల్లారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గానీ, నాయకులను గానీ ఏమీచేయలేడని ధ్వజమెత్తారు. శనివారం మండలంలోని తూంకుంటలో గల మొగుళ్ళ వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ తూంకుంట మున్సిపల్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో మల్లారెడ్డి మంత్రిగా పనిచేసి నియోజవర్గానికి ఒక్క డిగ్రీ కళాశాల కూడా తేలేకపోయాడాని, దొంగలతో చేతులు కలిపి అంతులేని అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించారు. నియోజవర్గంలోని మేడ్చల్, శామీర్‌పేట, కీసర, ఘట్‌కేసర్‌లకు రోడ్లు వేయలేకపోయాడని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే మేడ్చల్, శామీర్‌పేట రోడ్లకు ఆర్మీని ఒప్పించి ఆరు లేన్ల రోడ్లను మంజూరు చేయించిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదేనని అన్నారు. అనుమతులను తీసుకోకుండానే మల్లారెడ్డి కళాశాల, ఫంక్షన్‌హాళ్ల భవనాలను నిర్మించడం దారుణమని అన్నారు. మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు, కుమారుడు సుద్దపూసలేనని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో బీఆర్ఎస్ ఓడిపోయి భూస్థాపితం కావడం, మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పట్నం సునీతారెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు, తొడగొట్టడాలు గుర్తున్నాయని, అందుకు మల్లారెడ్డి మూల్యం చెల్లించక తప్పదని, నోరు అదుపులో పెట్టుకొని ఉండాలని హితవు పలికారు. నియోజకవర్గంలో ఎన్నో చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్నారని మల్లారెడ్డిపై ధ్వజమెత్రాటి. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వైఎస్ గౌడ్, నాయకులు మహేందర్‌రెడ్డి, రాంరెడ్డి, బాలేష్, మహేందర్‌యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం

శామీర్‌పేట మండలం తూంకుంటలోని మొగుళ్ళ వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నేడు(ఆదివారం) ఉదయం 10 గంటలకు మేడ్చల్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు వజ్రేష్‌యాదవ్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. శామీర్‌పేట, కీసర, ఘట్‌కేసర్, మేడ్చల్ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, సుధీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రానున్నట్లు తెలిపారు.

టెన్త్ పరీక్ష కేంద్రంలోకి ప్రభుత్వ టీచర్ అక్రమ ప్రవేశం

- పరీక్ష నిర్వాహకులను విధుల నుంచి తప్పించిన డీఈవో
- రంగారెడ్డి జిల్లా కేశంపేటలో ఘటన

షాద్‌నగర్, మార్చి 23 : కేశంపేట మండల కేంద్రంలోని పదో తరగతి పరీక్ష కేంద్రంలోకి ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు అక్రమంగా ప్రవేశించడం కలకలం రేపింది. దీనిపై చర్యగా జిల్లా విద్యా శాఖ అధికారి సుశీందర్‌రావు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ నర్సింహులు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ కృష్ణయ్యలను విధుల నుంచి తప్పించారు. వివరాల్లోకి వెళితే.. కేశంపేటలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం గణిత శాస్త్రం పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో ఇదే మండలం నిడుదవెళ్లికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కేశంపేట పరీక్ష కేంద్రం వద్దకు కారులో వచ్చాడు. అయితే, అక్కడ విధులు నిర్వహిస్తున్న ఓ పోలీస్ కానిస్టేబుల్ అతడిని గమనించి అడ్డుకోవడంతో తాను ఉన్నతాధికారినంటూ సమాధానం చెప్పాడు. అనంతరం నేరుగా పరీక్ష కేంద్రంలోనికి వెళ్లాడు. ఈ విషయమై వెంటనే కానిస్టేబుల్ జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం చేరవేశాడు. దీనిపై డీఈవో పూర్తి వివరాలు సేకరించారు. పరీక్ష మొదలైన తర్వాత బయటి వ్యక్తులు ఎవరూ పరీక్ష కేంద్రంలోకి వెళ్లే అనుమతి లేదు. దీంతో ఎగ్జామ్ సెంటర్ సూపరింటెండెంట్ నర్సింహులు, డీవో కృష్ణయ్యలను విధుల నుంచి తప్పించారు. కాగా, షాద్‌నగర్‌లోని కుంటబడికి చెందిన రాజశేఖర్ అనే ఉపాధ్యాయుడిని కేశంపేట పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌గా, మొగిలిగిద్ద పాఠశాలకు చెందిన భరత్ అనే మరో ఉపాధ్యాయుడిని డీవోగా నియమించారు.

వడ్డీ డబ్బుల కోసం దాష్టీకం

- అప్పు తీసుకున్న వ్యక్తిని చితకబాదిన వైనం
- వ్యక్తిపై కేసు నమోదు

తాండూరు, మార్చి 23 : తీసుకున్న డబ్బులకు వడ్డీ చెల్లించలేదని ఓ వ్యక్తి దాష్టీకానికి పాల్పడ్డాడు. డబ్బులు తీసుకున్న వ్యక్తి చేతులు కట్టేసి కాలితో తన్నుతూ పిడిగుద్దులు గుద్దాడు. కుటుంబ సభ్యులతో ఆ తతంగం అంతా వీడియో తీయించాడు. అది కాస్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. తాండూరు పట్టణం రాజీవ్‌కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ బాలయ్య అదే పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన మ్యాదరి రవి అనే వ్యక్తి వద్ద మూడు నెలల క్రితం రూ.5వేలు అప్పు తీసుకున్నాడు. దీనికి నెలకు రూ.500 వడ్డీ చెల్లించాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. కాగా, మూడు నెలలకు కలిపి మొత్తం రూ.6500 అయ్యింది. అయితే, తీసుకున్న డబ్బు, వడ్డీ ఇవ్వడం లేదని.. శుక్రవారం రవి బాలయ్యను తన ఇంటికి తీసుకెళ్లాడు. అనంతరం అతడిని చితకబాదాడు. ఈక్రమంలో వీడియో కూడా తీయించాడు. సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది వైరల్ అయ్యింది. దాంతో బాధితుడు పట్టణ పోలీసులకు ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.

ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తున్న మోదీ : సీపీఎం



ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నం, మార్చి 23: కేంద్రంలో మోదీ ప్రభుత్వం బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడే ప్రతిపక్ష పార్టీలను టార్గెట్ చేస్తూ కేసులు పెట్టి అక్రమంగా అరెస్టులు చేయిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.సామేల్ ఆరోపించారు. వామపక్షాలు ఇచ్చిన పిలుపు మేరకు మోదీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ శనివారం ఇబ్రహీంపట్నంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపి ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈడీ, ఐటీ, సీబీఐలను తమ జేబు సంస్థలుగా ఉపయోగించుకుంటూ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కుట్రలు చేస్తోందన్నారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఎమ్మెల్సీ కవితల అరెస్టులు కూడా ఇందులో భాగమేనని ఆయన ఆరోపించారు. సీపీఎం మండల కార్యదర్శి జంగయ్య, నాయకులు పురుషోత్తం, ఆనంద్, ముసలయ్య, గణేష్, విఘ్నేష్, బుగ్గరాములు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ కప్ అండర్-9 చెస్ విజేతలు అభినవ్, నిత్య

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి) మార్చి 23 : వరాస్ చెస్ అకాడమీ చిల్డ్రన్స్ కప్ అండర్-9 బాలుర కేటగిరీలో బి.శ్రీఅభినవ్, బాలికల విభాగంలో కె.నిత్య విజేతలుగా నిలిచారు. ఈమేరకు శనివారం నగరంలోని ఉప్పల్‌లో గల వరాస్ చెస్ అకాడమీలో ప్రారంభమైన ఈ పోటీల్లో బాలుర అండర్-9 విభాగంలో అభినవ్ టైటిల్ కైవసం చేసుకోగా, నారాయణ రన్నరప్‌గా నిలిచాడు. బాలికల అండర్-9 కేటగిరీలో నిత్య, అండర్-11లో అనికారెడ్డి టైటిళ్లు సాధించారు. బాలుర అండర్-11లో ఆద్యాన్ విజేతగా నిలవగా, ధీరజ్ రన్నరప్ టైటిల్‌తో సరిపెట్టుకున్నాడు.

క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి



రోల్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

శంషాబాద్, మార్చి 23 : క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని డెకత్లాన్ స్పోర్ట్స్ కాంప్లెక్ ప్రాంగణంలో శనివారం అండర్ 16 రోల్‌బాల్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ క్రీడాకారుడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషి చేయాలన్నారు. అన్ని క్రీడా పోటీల్లో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని, క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరటి రాజు, వెంకటేష్‌గౌడ్ తదితరులున్నారు.



ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ)-హైదరాబాద్‌లో శనివారం ఏర్పాటుచేసిన ఫ్లాగ్‌షిప్ పబ్లిక్ పాలసీ కాన్‌క్లేవ్‌లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రసంగించారు.

ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి : ఏసీపీ



కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

ఇబ్రహీంపట్నం, మార్చి 23 : ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు కోరారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా శనివారం ఇబ్రహీంపట్నంలో పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. పట్టణంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ, సీతారాంపేట్, ఖానాపూర్‌లో కవాతు జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రహదారులపై చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిఘా పెంచామన్నారు. కవాతులో సీఐ సత్యనారాయణ, ఎస్సైలు మారయ్య, షైబెల్లి, నాగరాజు, ఏఎస్సై రత్నయ్య పోలీసు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను కలిసిన మల్లు రవి



రవిని సన్మానిస్తున్న ఎమ్మెల్యేలు కసిరెడ్డి, వంశీకృష్ణ

ఆమనగల్లు, మార్చి 23 : కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని కసిరెడ్డి నివాసంలో కలిసి తన విజయానికి సహకరించాలని ఎమ్మెల్యేలను కోరారు. ఈ సందర్భంగా మల్లు రవిని ఎమ్మెల్యేలు సత్కరించారు. అదేవిధంగా మాజీ ఎంపీ మంద జగన్నాథ్, ఆయన కుమారుడు మంద శ్రీనాథ్‌ను మల్లు రవి మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు వస్పుల జంగయ్య, గుర్రం కేశవులు, మధుసూదన్‌రెడ్డి, ఉన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి

యాచారం, మార్చి 23 : భగత్‌సింగ్ ఆశయ సాధనకు యువత కృషి కృషి చేయాలని డీవైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జంగయ్య, ఎస్ఎఫ్‌ఐ మండల అధ్యక్షుడు విప్లవ్‌కుమార్ అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా శనివారం యాచారం మండల కేంద్రంలో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం వారి ప్రాణాలర్పించారని కొనియాడారు. ప్రజాసంఘాల నాయకులు పి.అంజయ్య, బ్రహ్మయ్య, వంశీ, భగత్, ప్రభూ, భూషణ్ పాల్గొన్నారు.



యాచారంలో నివాళులర్పిస్తున్న నాయకులు

అమరవీరులకు ఘన నివాళి

షాద్‌నగర్ : కేశంపేట మండల కేంద్రంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌కు టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు శనివారం ఘన నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సాధన కోసం ఉరికోయలను ముద్దాడిన వారి త్యాగం మరువలేనిదని వారు కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆ సంఘం అధ్యక్షుడు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యక్షులు ప్రకాశ్, వెంకటేశ్వర్లు, కార్యదర్శి చాన్నరావు సభ్యులు, పార్వతమ్మ, రజని, ఆనంద్‌కుమార్, పాల్గొన్నారు.

వర్ధంతి, జయంతిని అధికారికంగా నిర్వహించాలి

ఆమనగల్లు : భగత్‌సింగ్ వర్ధంతి, జయంతి వేడుకలను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డీవైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పిప్పళ్ల శివశంకర్ కోరారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆమనగల్లు పట్టణంలో శనివారం ఎస్ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో స్థానిక మాస్టర్ డిగ్రీ కళాశాలలో ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి శివశంకర్ హాజరై భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సూచించారు. పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు వస్పుల రవీందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కామల్లపల్లి అరుణ్‌కుమార్, ఎస్ఎఫ్‌ఐ నాయకులు పవన్ చందు, సాయికుమార్, అధ్యాపకులు కృష్ణయ్య, చెన్నయ్య, రాంచంద్రయ్య, విష్ణు, పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఘన నివాళులు

చేవెళ్ల : భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలో శనివారం ఎన్ఎస్‌యూఐ నాయకులు భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ భగత్‌సింగ్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మనికంఠ, జగదీశ్ పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

షాద్‌నగర్ అర్బన్ : భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని ఆయన విగ్రహానికి ప్రజాసంఘాల నాయకులు శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీషువారిని ఎదురించిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు ఉరికంబాన్ని ముద్దాడారని గుర్తుచేశారు. వివిధ సంఘాల నాయకులు రోమియో రమేష్, నక్కల వెంకటేష్‌గౌడ్, మలినేని సాంబశివరావు, నలమోని శ్రీధర్, బసరాజు, సుధాకర్‌గౌడ్, రాజేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల సేవలను స్మరించుకోవాలి

చేవెళ్ల : దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కృషి చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని చేవెళ్ల ఎంపీటీసీ గుండాల రాములు, చేవెళ్ల మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి ఎ. అనంత్‌రెడ్డి పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి రాజేశ్ అన్నారు. శనివారం భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని భగత్‌సింగ్ కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశ భక్తిని కలిగి ఉండటంతో పాటు దేశసమగ్రతను కాపాడాలని కోరారు. నవ యువ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. సాయికుమార్, ఉపాధ్యక్షులు శివశంకర్, బ్యాగరి శ్రీను, కృష్ణనాయక్, కోశాధికారి బి. మల్లేశ్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సిహెచ్. రాజు, నాయకులు సత్యనారాయణ, వెంకటేశ్, కుమార్, ముకేష్, శ్రీకాంత్, ఆశోక్, కిరణ్, నర్సింలు తదితరలుఉ ఉన్నారు.



చేవెళ్లలో నివాళులర్పిస్తున్న నాయకులు



షాద్‌నగర్ : యూటీఎఫ్ ఆధ్వర్యంలో నివాళి



ఆమనగల్లులో నివాళులర్పిస్తున్న విద్యార్థులు



శంషాబాద్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

క్రైం కార్నర్

శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో చోరీ

ఇబ్రహీంపట్నం, మార్చి 23 : ఇబ్రహీంపట్నం పీఎస్ పరిధి పోచారం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చొరబడి స్వామివారి రెండు పంచలోహ విగ్రహాలను ఎత్తుకెళ్లారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. వీటి విలువ రూ.లక్ష ఉంటుంది. దుండగులు ఆలయానికి ఉన్న తాళం తొలగించి చోరీకి పాల్పడ్డారు. శనివారం ఉదయం ఏసీపీ కేపీవీ రాజు ఆలయాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. క్లూస్ టీంను రప్పించి వివరాలు సేకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అనుమతి లేకుండా నిల్వ చేసిన మద్యం పట్టివేత

యాచారం, మార్చి 23 : యాచారం, హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ల పరిధిలో శనివారం యాచారం, ఎల్బీనగర్ ఎస్వోటీ పోలీసులు దాడులు చేసి అనుమతి లేకుండా నిల్వ చేసిన మద్యాన్ని పట్టుకున్నారు. కొత్తపల్లిలో అల్లం నాగరాజు అనే వ్యక్తి ఇంట్లో నిల్వ చేసిన రూ. 3వేల విలువైన మద్యాన్ని, తమ్మలోనిగూడలో బాలం రాములు అనే వ్యక్తి ఇంట్లో నిల్వ చేసిన రూ.2500 విలువైన మద్యాన్ని పట్టుకున్నట్లు సీఐ శంకర్‌కుమార్ తెలిపారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సార్లరావులపల్లి గ్రామంలో ఎస్వోటీ పోలీసులు కొర్ర రవి అనే వ్యక్తి ఇంట్లో నిల్వ చేసిన రూ.5వేల విలువైన మద్యాన్ని పట్టుకున్నట్లు సీఐ నర్సింహారావు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆ సీఐలు చెప్పారు. కాగా యాచారం మండలంలోని కొత్తపల్లి, నందివనపర్తి గ్రామాల్లో శుక్రవారం రాత్రి రూ.8వేల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గోపాల్ చెప్పారు. కొత్తపల్లి గ్రామంలో యాదయ్య అనే వ్యక్తి ఇంట్లో అనుమతి లేకుండా నిల్వ చేసిన రూ. 4వేల విలువైన మద్యాన్ని, నందివనపర్తి గ్రామంలో బాలరాజ్ అనే వ్యక్తి ఇంట్లో నిల్వ చేసిన రూ.4వేల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు. గ్రామాల్లో అనుమతి లేకుండా మద్యం నిల్వ చేసినా, ఓటర్లను ప్రలోభపెట్టినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం



మృతదేహం

చేవెళ్ల, మార్చి 23 : గుర్తుతెలియని ఓ వృద్ధురాలి శవం లభించిన సంఘటన శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. శంకర్‌పల్లి మండల పరిధిలోని సింగాపురం గ్రామ పరిధిలోని సంగారెడ్డి బైపాస్ రోడ్డు పక్కన గుర్తు తెలియని దాదాపు 65 సంవత్సరాల వయసుగల ఓ వృద్ధురాలి మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోలీసులు పరిశీలించారు. ఆమె ఆచూకి తెలిసిన వారు ఉంటే శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

350 గ్రాముల గంజాయి స్వాధీనం.. ఒకరి రిమాండ్

ఇబ్రహీంపట్నం, మార్చి 23 : మహేశ్వరం ఎస్వోటీ, స్థానిక పోలీసులు ఇబ్రహీంపట్నంలో ఓ వ్యక్తి నుంచి 350 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకుని శనివారం రిమాండ్‌కు పంపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బిహార్‌లోని కైమూర్ జిల్లా బెలూరికి చెందిన చంద్రవన్స్ బైంద్(64) కొంతకాలంగా కుటుంబంతో ఇబ్రహీంపట్నంలో ఓ అద్దె ఇంట్లో ఉంటూ కూలీ పని చేస్తున్నాడు. బిహార్ నుంచి గంజాయి తీసుకువచ్చి ఇక్కడ కార్మికులకు ఎక్కువ ధరకు అమ్ముతున్నాడని సమాచారం అందుకున్న మహేశ్వరం ఎస్వోటీ, స్థానిక పోలీసులు గురువారం అతని ఇంటిపై దాడి చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.పది వేలు ఉంటుంది. ఈ మేరకు అతనిపై కేసులు నమోదు చేసి శనివారం రిమాండ్‌కు పంపినట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

సెంట్రింగ్ బాక్స్‌ల అపహరణ

ఆదిభట్ల, మార్చి 23 : ఓ ఇంటి నిర్మాణం కోసం తీసుకొచ్చిన సెంట్రింగ్ బాక్స్‌లను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఆదిభట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహేశ్వరం మండలం రావిరాలకు చెందిన గున్నాల నిరీక్షణ్ వండర్‌లా సమీపంలో ఇంటి నిర్మాణం కోసం ఈ నెల 14న 100 సెంట్రిగ్ బాక్స్‌లను తెప్పించాడు. కాగా శనివారం ఉదయం వెళ్లి చూడగా రూ.డెబ్బైవేలు విలువ చేసే ఆ సెంట్రింగ్ బాక్స్‌లు కనిపించకపోవడంతో శనివారం సాయంత్రం ఆదిభట్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బెల్టు షాపుపై పోలీసుల దాడి

ఆదిభట్ల, మార్చి23 : అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న ఓ బెల్టు షాపుపై పోలీసులు దాడి చేసి అందులో నిల్వ ఉంచిన 72 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదిభట్ల మున్సిపాలిటీ బొంగ్లూరు పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉండే తిరుపతయ్య అనే వ్యక్తి ఓ బెల్టు షాపు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేసి అతని ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన రూ.11,210 విలువ చేసే మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అతన్ని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

ఆటోను ఢీకొన్న లారీ వ్యక్తి మృతి.. ఇద్దరికి గాయాలు

చేవెళ్ల, మార్చి 23 : ఓ ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలయిన సంఘటన శనివారం శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై భాస్కర్ తెలిపిన ప్రకారం కర్నాటకకు చెందిన కేఏ 10ఏ 7201 నెంబరు గల లారీ హైదరాబాద్ నుంచి షాద్‌నగర్ వైపు వెళుతుండగా మార్గ మధ్యలో హైదరాబాద్-బెంగుళూర్ జాతీయ రహదారి పెద్దషాపూర్ వద్ద అదే రూట్లో వెళుతున్న టీఎస్ 10 యూడీ 2206 ఆటోను ఢీకొని బస్టాప్‌లో వేచిచూస్తున్న జూకల్ గ్రామానికి చెందిన బాల్‌రెడ్డి(52) కొత్తూరుకు చెందిన మాధవి, షాద్‌నగర్‌కు చెందిన పదమ్మలను ఢీకొంది ఈ ఘటనలో బాల్‌రెడ్డి అక్కడిక్కడే మృతిచెందగా ఇద్దరు మహిళలకు తీవ్ర గాయలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డ వారిని శంషాబాద్‌లోని ట్రైడెంట్ ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన బాల్‌రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. బస్సు కోసం బస్టాప్‌లో వేచి చూస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బీజేపీకి అండగా మాదిగ ఉప కులాలు



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చేవెళ్ల, మార్చి 23 : ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ముందుడగు వేసిన బీజేపీకి మాదిగా ఉపకులాలు అండగా ఉండాలని, ఆ పార్టీ పక్షానే ఎమ్మార్పీఎస్ ఉంటుందని ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసారం శంకర్‌రావుమాదిగ, రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్‌మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్‌కుమార్, మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగట్టాలన్నారు. మోదీ చొరవతో ఏడుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం వర్గీకరణపై విచారణ జరుపుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవతో సానుకూలమైన తీర్పువస్తుందని, మాదిగ ఉప కులాల కల నెరవెరబోతుందన్నారు. చేవెళ్ల ఇన్‌చార్జి క్యాసారం శంకర్‌రావుమాదిగ, ప్రవీణ్‌కుమార్‌మాదిగ, శ్రీనివాస్, వెంకటయ్య, ప్రవీణ్‌కుమార్, శివప్రసాద్, ఉన్నారు.

● కడ్తాల్, మార్చి 23 : కడ్తాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కంబాలపల్లి జంగయ్య అనారోగ్యం మృతి చెందగా అతని కుటుంబాన్ని శనివారం సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి పరామర్శించి రూ.5 వేలు సహాయం చేశారు.

కనుల పండువగా బ్రహ్మోత్సవాలు

తలకొండపల్లి , మార్చి 23 : మండల పరిధిలోని చుక్కాపూర్ కల్కిదీన గుట్టపై గల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ సిద్ధాంతి పట్టాభి రామశర్మ, అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో భక్తులకు విశాల వసతులు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం గజవాహనసేవ, దీపోత్సం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



గజవాహన సేవలో భక్తులు

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

దేవుని పడకల్ గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీ అలివేలు మంగ, గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. నేటి (ఆదివారం) నుంచి 31 వరకు కొనసాగే బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

పోలీసులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి : సీపీ

షాద్‌నగర్, మార్చి 23 : పోలీసులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు. శనివారం జిల్లేడ్ చౌదరిగూడ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీసుశాఖపై ప్రజలకు నమ్మకం పెరిగేలా పనిచేయాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మెలగాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాల్లో గస్తీ పెంచడంతోపాటు పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, 100 డయల్ పై వేగంగా స్పందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి రోజు వాహనాలు తనిఖీ చేస్తూ రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగహన కలిగించాలని చెప్పారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి, క్రైం కేసుల వివరాలు తెలుసుకున్నారు. శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి, రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ సక్రం పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులకు సూచనలు చేస్తున్న సీపీ


పోషకాహారంతోనే మంచి ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీ టీచర్లు

చేవెళ్ల, మార్చి 23 : గర్భిణులు తప్పని సరిగా మంచి పోషకాహారం తీసుకోవాలని, దానితో మంచి ఆరోగ్యం కలుగుతుందని ఊరెళ్ల అంగన్‌వాడీ టీచర్ కె. అనసూయ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఊరెళ్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారంపై మహిళలకు అవగాహన కల్పించారు. పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలను వారికి చెప్పారు. ఆశ కార్యకర్తలు ఎం. ధనలక్ష్మి, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, మహిళలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



దీపికారెడ్డిని సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

మొయినాబాద్, మార్చి 23 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రఖ్యాత కూచిపూడి కళాకారిణి దీపికారెడ్డి అన్నారు. శనివారం మొయినాబాద్ మండల పరిధిలోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా సాధికారతపై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ మహిళలు బాగా చదువుకుని ఉన్నతులుగా ఎదగాలన్నారు. నూతన సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను మహిళలు రాణించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్, ఉదయ శ్రీకాకర్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సత్యనారాయణ, అరిస్టాటిల్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్, ఎల్. శ్రీనివాస్‌రెడ్డి, అధ్యపకులు సౌజన్యరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్యాస్ పాయింట్ ప్రారంభం

షాబాద్, మార్చి 23 : తమ కస్టమర్ల కోసం మండల పరిధిలోని హైతాబాద్‌లో హెచ్‌పీ గ్యాస్ పాయింట్‌ను ప్రారంభించామని హెచ్‌పీ గ్యాస్ జిల్లా సేల్స్ ఆఫీసర్ శివకృష్ణ అన్నారు. శనివారం హైతాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ పాయింట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ అవకాశాన్ని వినయోగదారులు సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇక్కడ 2కేజీ, 5కేజీ, 19కేజీ, గ్యాస్ సిలిండర్‌లు లభిస్తాయన్నారు. గ్యాస్ సర్వీస్ డీలర్ శ్రీనివాస్‌బాబు, దిలీప్‌కుమార్, కిరణ్, ఇస్మాయిల్, అఖిల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

ఆమనగల్లు, మార్చి 23 : ఆమనగల్లు పట్టణానికి చెందిన జంతుక రాములమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబాన్ని శనివారం జీఎస్ఆర్ యువసేన నాయకులు పరామర్శించారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి సమకూర్చిన నిత్యావసర సరుకులను యువసేన నాయకుడు చలిచీమల సతీష్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బీమయ్య, జంగయ్య, కృష్ణ, శివ, తదితరులు ఉన్నారు.

ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న మోదీ



నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

చేవెళ్ల, మార్చి 23 : ప్రధాని మోదీ ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని సీపీఐ నాయకులు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలు సీజ్‌చేయడం, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం సీపీఐ నాయకులు శంషాబాద్‌లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు పాలమాకుల జంగయ్య, పర్వతాలు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతలపై మోదీ ఈడీ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. గొంతునొక్కే రాజకీయాలు మానుకోకపోతె అన్ని పార్టీలు కలసి తిరుగుబాటు చేస్తాయని హెచ్చరించారు. రాముడి పేరుతో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.

పోలింగ్ శాతాన్ని పెంచాలి : ఎంపీడీవో



ఓటర్ల ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపీడీవో

ఆమనగల్లు, మార్చి 23 : ఓటు విలువను తెలియజేస్తూ పోలింగ్ శాతాన్ని పెంచేలా చూడాలని ఎంపీడీవో పారుక్ హుస్సేన్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా వారి ఓటు హక్కును వినియోగించుకునేలా అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్‌వోలు అవగాహ కల్పించాలని ఆయన చెప్పారు. ఆమనగల్లు పట్టణంలో శనివారం ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీడీపీవో రోజా, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లతో కలిసి ఎంపీడీవో ర్యాలీని ప్రారంభించారు. ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని మంచి ప్రజాప్రతినిధిని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు పౌరులకు ఉన్న ఆయుధం ఓటు అని పేర్కొన్నారు. బీఎల్వోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, పాల్గొన్నారు.

మాల్‌ప్రాక్టీస్‌కు సహకరిస్తే క్రిమినల్ కేసులు

మాడ్గుల, మార్చి 23 : పదో తరగతి పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్‌కు సహకరించేవారిపై క్రిమినల్ కేసులు తప్పవని డీఈవో హెచ్చరించారు. మాడ్గుల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇర్విన్, మాడ్గుల పాఠశాలల్లో జరుగుతున్న పదో తరగతి పరీక్షలను శనివారం డీఈవో శశిధర్‌రావు సందర్శించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు సంబంధించిన వారు ఎవరూ ఉండరాదని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో చిట్టీలు దొరికితే సంబంధిత ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. మాల్‌ప్రాక్టీస్‌కి సహకరించే వారిపై చర్యలు తీసుకుంటామని పరిక్షకేంద్రాల సూపరిండెంట్లు సుదర్శన్‌రెడ్డి, జాక్విన్‌రెడ్డి, రామస్వామిలకు సూచించారు.

ప్రతీ గ్రామంలో మొక్కలు నాటాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

యాచారం, మార్చి 23 : వచ్చే వానాకాలంలో ప్రతీ గ్రామంలో విరివిగా మొక్కలు నాటాలని, మొక్కలు ఎక్కువగా పెరిగితే వాతావరణ కాలుష్యం నుంచి కాపాడుకోవచ్చని యాచారం ఎంపీడీవో నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కేస్లీతండా, మంతన్‌గౌరెల్లి గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. పంచాయతీ కార్యాలయాల్లో రికార్డులను తనిఖీ చేశారు. హరితహారం నర్సరీలను సందర్శించి మొక్కల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పంచాయతీ కార్యదర్శులకు సలహాలిచ్చారు. మొక్కల సంరక్షణ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. వంద శాతం పన్నులు వసూలు చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఎండలో ఉపాధి హామీ పనులు చేయకుండా జాగ్రత్త పడాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఆ యన వెంట ఎంపీవో ఉమారాణి, ఉపాధి హామీ పథకం ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శివశంకర్‌రెడ్డి ఉన్నారు.

ఉత్సాహంగా హోళీ వేడుకలు

కడ్తాల్, మార్చి 23: రంగుల పండుగ హోళీ వేడుకలు కడ్తాల మండల కేంద్రంలోని ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై స్కూల్‌లో శనివారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని, సరదాగా గడిపారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంతో మునిగితేలారు. ఈ సందర్భంగా హోళీ విశిష్టతను పాఠశాల వ్యవస్థాపకుడు శేషగిరిరావు, రమేష్, ప్రిన్సిపాల్ సంజీవ్ విద్యార్థులకు వివరించారు. హోళీ వేడుకల్లో హానికరమైన రసాయనాలను వినియోగించరాదని సూచించారు. ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



హోళీ వేడుకల్లో చిన్నారులు